


# లోకాన పిచ్చోళ్ళు

_కొంపెల్ల విశ్వం

**పాత్రలు:**

**రాజాధిరాజు — హీరో కాని హీరో**
**ప్యూన్ — ప్యూనే!**
**ఆంజనేయులు — ఆఫీసరు**
**కళ్యాణపల్లి.... అభ్యర్థిని**
**భీమరాజు — పనికి పోతరాజు**
**సుబ్బారావు — ఆఫీసరు గారి ఫ్రెండు, డాక్టర్**
**నేను — అభ్యర్థి**
**సత్యమూర్తి.... అభ్యర్థి**

( అది ఒక ఆఫీసరు గారి గది. ఆఫీసరు గారింకా రాలేదు. ప్యూన్ మాత్రం వచ్చి ఫైళ్ళు సర్దుతున్నాడు. ఆ రోజు అక్కడ ఇంటర్వ్యూలు జరగాల్సి ఉన్నాయి. అభ్యర్థులు వచ్చి బయట వెయిట్ చేస్తున్నారు. ఒక వ్యక్తి బయటనుంచి బూట్లు టకటకా చప్పుడు చేస్తూ వచ్చాడు. ఫుల్ సూట్‌లో ఉన్నాడు. జుట్టుమాత్రం కాస్త చిందరవందరగా ఉంది. చేతిలో బ్రీఫ్ కేసు ఉంది. విలాసంగా లోపలి కొచ్చేస్తుంటే ప్యూన్ 'హా'శ్చర్యపోయి అటే చూస్తూ నించున్నాడు. ఆఫీసరు కూర్చునే టేబిల్ వద్దకు వచ్చేశాడు. )

అతను : బుద్ధుందా లేదా?

(ప్యూన్ ఎవరినో అన్నట్టు వెనక్కి తిరిగిచూశాడు.)

అతను : మాట్లాడవేం?

ప్యూన్ : ఎస్సార్!

అతను : బుద్ధుందా లేదా అని అడుగుతున్నాను.

ప్యూన్ : అడుగుతున్నారని తెలుసు, సార్! కానీ ఎవరి గురించి అడుగుతున్నారో తెలీదు సార్!

అతను : ఇంకెవరి గురించి...?

ప్యూన్ : నా గురించేనా సార్.

అతను : కాదు. మీ ఆఫీసరు గురించి.

ప్యూన్ : ఆ విషయం నన్నడిగితే నాకు ఎలా తెలుస్తుంది సార్!

అతను : షటప్, ఎక్కువ మాట్లాడద్దు.

ప్యూన్ : ఇంతకీ... తమరు...

అతను : ఎవరు అని అడుగుతావ్. కానీ నేను నిన్ను ఎవరు అని అడిగానా? లేదు. చూడగానే ప్యూన్ అని పోల్చుకున్నా.

ప్యూన్ : అంటే...తమరు...

అతను : ప్చ్! భయపడకు. చెప్పేయ్.

ప్యూన్ : మా ఆఫీసరుగారికి పై ఆఫీసరుగారన్న మాట. అయ్యబాబోయ్ క్షమించండి సార్! గుర్తు పట్టలేకపోయాను.

అతను : ఈ రాజాధిరాజుని సామంతులే గుర్తు పట్టలేరు. సామాన్యుడివి నువ్వేం పడతావ్?

ప్యూన్ : బాబూ! నేను గత పన్నెండు ఏళ్ళుగా ఈ ఆఫీసులో ప్యూన్‌గా పనిజేస్తున్నాను. అయినా...

రాజాధిరాజు : ప్రమోషన్ రాలేదంటావ్. రాదయ్యా!

వస్తే అది ప్రమోషన్ ఎందుకవుతుంది ? అయినా మీ ఆఫీసరు నీకు ప్రమోషన్ రావడానికి వీల్లేదు అని గట్టిగా రాసి పడేస్తే ఎలా వస్తుంది ?

ప్యూన్ : ఆఁ ఎంత మోసం బాబూ! ఆంజనేయులు బాబు నా కింత అన్యాయం చేస్తాడా?

రాజాధిరాజా : చేస్తాడు. అతన్నే నమ్ముకున్నావు కదా ! నమ్ముకున్నవాన్నేకదా అన్యాయం చేయగలం.

(కాలింగ్ బెల్ నొక్కుతూ)

రాజాధిరాజా : ప్యూన్! తల పోటుగా ఉంది—కాస్త కాఫీ తీసుకొస్తావా!

ప్యూన్ : ఎప్పుడో తెచ్చాను, సార్! ఫ్లాస్కులో సిద్ధంగా ఉంది.

రాజాధిరాజా : నే వొస్తానని నీకు ముందే తెలుసా?

ప్యూన్ : తెలీదు, సార్! ఆంజనేయులుగారి కోసం తెచ్చాను.

రాజాధిరాజా : వ్వాట్! అతనింకా రాలేదు. అతని కోసం కాఫీ వచ్చేసిందే !

(ప్యూన్ కాఫీ కప్పులో పోసి రాజాధిరాజుకి ఇచ్చాడు. అతను తాగబోయేంతలో రెండు కాళ్ళూ పట్టుకున్నాడు. ఉలిక్కి పడ్డాడు.)

రాజాధిరాజా : ఇదేమిటి, కాఫీ తాగకుండానే కాళ్ళు పట్టుకుంటున్నావ్.

ప్యూన్ : మీరు ప్రమోషన్ ఇస్తానంటే తప్ప వదలను బాబూ !

రాజాధిరాజా : వెర్రి వేషాలేస్తే వేడి కాఫీ నెత్తి మీద పోసేస్తాను. నా కాళ్ళు పట్టుకుని నీ మనసులో నువ్వు 'నేను వసుదేవుణ్ణి' అనుకుంటున్నావులా ఉంది. చంపేస్తాను జాగ్రత్త.

ప్యూన్ : అదేం లేదు బాబూ! తమరు స్తిమితపడి కాఫీ తాగండి.

రాజాధిరాజా : లేదు. కాఫీ తాగి స్తిమితపడతాను.

(రాజాధిరాజా కూర్చుని కాఫీ తాగాడు. కాలింగ్ బెల్ నొక్కుతూ "ప్యూన్" అని అరవాడు.

ప్యూన్ : ఎస్సార్! నా పేరు...

రాజాధిరాజా : ప్యూను—నాకు తెలుసు. నీకు ప్రమోషన్ గ్యారంటీ. పదకొండు గంటలకు ఇంటర్వ్యూలు పెట్టుకుని ఇంకా మీ ఆఫీసరు రాకపోవడం ఏమీ బాగులేదు.

ప్యూన్ : అవును—బాగులేదు సార్!

రాజాధిరాజా : షటప్. బావుందో లేదో చెప్పాల్సిన వాణ్ణి నేను. నువ్వు కాదు. వరసగా అభ్యర్థుల్ని పిలు. ఒక పట్టు పట్టేద్దాం.

ప్యూన్ : ఎస్సార్!

రాజాధిరాజు : నెంబర్ వన్. గొట్టుముక్కల వాసుదేవరావ్.

ప్యూన్ : అట్టుముక్కల వాసుదేవరావు, అట్టుముక్కల వాసుదేవరావు, అట్టుముక్కల వాసుదేవరావ్.

రాజాధిరాజా : మున్సిఫ్ కోర్టులోంచి పారిపోయి వచ్చావేమిటి—మూడుసార్లు అరుస్తున్నావ్. ఇంటర్వ్యూలు అయ్యాక తిండుగానిలే అట్టుముక్కలు. ఈ కుర్రాడి పేరు గొట్టు ముక్కలు. సరిగ్గా పిలు!... అడుగో వస్తున్నాడ్లే...

(వాసు ప్రవేశిస్తాడు. దర్జాగా, ఠీవిగా ఉన్నాడు. కొత్తగా సినిమాల్లో ప్రయత్నిస్తున్న కుర్రాడిలా ఉన్నాడు. సరాసరి వచ్చి రాజాధిరాజుని కనీసం విష్ అయినా చేయకుండా కుర్చీలో కూచున్నాడు. రాజాధిరాజా ఆశ్చర్యపోయాడు.)

రాజాధిరాజా : ఎవరు నువ్వు ?

వాసు : వాసుని.

రాజాధిరాజా : అయితే—ఇది నీ ఇల్లనుకున్నావా, నా ఆఫీసనుకున్నావా?

వాసు : మీ ఆఫీసనే అనుకున్నాను. నా ఇల్లయితే ఇంకా ఫ్రీగా ఉండేవాడిని.

రాజాధిరాజా : ఉద్యోగంకోసం వచ్చినవాడివి—అంత అహంకారం పనికిరాదు.

వాసు : బోడి ఉద్యోగం. నాకు కాకపోతే మరెవరికొస్తుంది ?

రాజాధిరాజా : బోడి ఉద్యోగం అయితే నీకె



—సి. హెచ్. వి. రమణశంకర్ రెడ్డి

వస్తుంది. ఇది బోడిది కాదు. చక్కటి క్రాపు, మీసాలూ ఉన్నాయి. అంచేత నీకు రాదు.

వాసు : ఎవరితో మాట్లాడుతున్నారో తెలుసా?

రాజాధిరాజా: హోప్‌లెస్ ఫెలో! అమాట అడగాల్సింది నేను.

వాసు : ఏం అంత గొప్పవారా మీరు?

రాజాధిరాజా : విల్ యు ప్లీజ్ గెట్ అప్ అండ్ గెట్‌అవుట్ ఫ్రం హియర్.

వాసు : ఇంగ్లీషు నాకూ వచ్చును.

రాజాధిరాజా : కానీ నా అంత బాగా చస్తే రాదు. అప్పరాల్ నువ్వు మెట్రిక్ పాసయ్యావు. కానీ నేను డబల్ ఎం. ఏ. విత్ గోల్డ్ మెడల్స్. తెలిసిందా?

వాసు : మీకు తెలియాల్సిం దొకటి ఉంది.

రాజాధిరాజా : ఏమిటి?

వాసు : ఈ ఉద్యోగం వచ్చినట్టు మీరు నాకే ఇచ్చి తీరాలి.

రాజాధిరాజా : ఉద్యోగం నీకు ఇవ్వను. అయినా చావను.

వాసు : ఈ ఉత్తరం ఒకసారి చూసి మాట్లాడతారా?

(వాసు ఉత్తరం ఇచ్చాడు. రాజాధిరాజా చదువుతున్నాడు. అతను చదువుతుండగానే వాసు మాట్లాడుతున్నాడు.)

వాసు : స్వయాన మంత్రిగారు రాసిచ్చిన ఉత్తరం అది. అఫ్‌కోర్స్, మీకు కాదు మీ హెడ్డాఫీసులో డైరెక్టర్ గారికి! అక్కణ్ణించి మీకు ఆదేశాలు అందే ఉంటాయి.

రాజాధిరాజా : ఈ ఉత్తరం నా దగ్గిర ఉంచుతావా?

వాసు : ఏం?

రాజాధిరాజా : ఏమీ లేదు. ఫోటో స్టాట్ కాపీలు తీయించి అన్ని పత్రికల్లోనూ వేయించి మీ మంత్రిగారి పదవికి ఎసరు పెట్టిద్దామని.

వాసు : అప్పరాల్ ఆఫీసరుగాడివి—నువ్వెళ్ళి మా మంత్రిగారిని ఢీ కొడతావా?

రాజాధిరాజా : అప్పరాల్ గుమాస్తా కూడా కానివాడివి—నా లాంటి ఆఫీసర్‌తో నువ్వు ఢీ కొడితే తప్పు లేదూ! పో అవతలికి.

వాసు : మా మంత్రిగారి ఉత్తరం నాకు ఇచ్చెయ్—వెళ్ళిపోతాను.

రాజాధిరాజా : ఆ ఉత్తరమే నాకు శ్రీరామరక్ష. నీ కివ్వను—వెళ్ళు.

వాసు : ఆ ఉత్తరం ఇవ్వందే వెళ్ళను.

(రాజాధిరాజా 'ప్యూన్' అంటూ అరిచి బెల్లు కొట్టాడు.. ప్యూన్ పరిగెట్టు కొచ్చాడు. వాసు మండి పడ్డాడు. )

వాసు : నన్ను ప్యూన్ చేత గెంటిస్తావా?

రాజాధిరాజా : మర్యాదగా వెళ్ళకపోతే జరిగేది అదే.

వాసు : వెడతాను. నిన్ను శంకరగిరి మాన్యాలకు పంపి నీ నోట్లో పట్టు పట్టకపోతే—

రాజాధిరాజా : నువ్వు పట్టువదలని విక్రమార్కుడివే కాదు. వెళ్ళు, వెళ్ళు!

వాసు వెళ్ళిపోయాడు. ప్యూన్ అటే చూస్తున్నాడు.

ప్యూన్ : సిసింద్రీలా, సీమ టపాకాయలా చిర్రు

బుర్రు లాడుతున్నాడు— ఎవరు, బాబూ, ఈ బాబు?

రాజాధిరాజు : నీ బాబు!

ప్యూన్ : ఆ!

రాజాధిరాజు : మరీ ఎక్కువగా ఆశ్చర్యపోకు నెక్స్ట్ కాండిడేట్ కళ్యాణవల్లిని పిలు.

ప్యూన్ : కళ్యాణవల్లి...కళ్యాణవల్లి...కళ్యాణవల్లి.

రాజాధిరాజు : మూడు సార్లు పిలవడం మానవు కదా, ప్యూన్!

కళ్యాణవల్లి అధునాతనంగా అలంకరించుకుని లోనికి వచ్చింది. మంచి కనువిందుగా, చమ విందుగా ఉంది. కులుకుతూ నించుంది.


రాజాధిరాజు : నీ పేరు?

కళ్యాణవల్లి : కళ్యాణవల్లి.

రాజాధిరాజు : అబ్బ! పూరు—

కళ్యాణవల్లి : ఇదే!

రాజాధిరాజు : మరి—విలాసము?




కళ్యాణవల్లి : మీరు నా కింత తావిస్తే నా విలాసమూ ఇదే!

రాజాధిరాజు : నీ కాబోయే విలాసం ఇదేనని ఇంత విలాసంగా ఎలా చెప్పగలుగుతున్నావ్!

కళ్యాణవల్లి : నేను మీకు నచ్చానుగా.

రాజాధిరాజు : అని నేను చెప్పలేదుగా.

కళ్యాణవల్లి : ముందు ముందు చెబుతారుగా.

రాజాధిరాజు : నేను చెప్పనుగా.

కళ్యాణవల్లి : మీచేత ఎలా చెప్పించాలో నాకు బాగా తెలుసుగా.

అంటూ పైటవదిలేసింది. భుజాలోంచి మరింత అర్ధనగ్నంగా అవయవాలు తొంగి చూస్తు న్నాయి.

రాజాధిరాజు : మర్యాదగా పైట వేసుకుంటావా, లేకపోతే...

కళ్యాణవల్లి : ఊ—లేకపోతే—

రాజాధిరాజు : అయ్యబాబోయ్! నువ్వు బరితెగించిన ఆడదానివి.

కళ్యాణవల్లి : అప్పుడే ఏం చూశారు! మరి నాకు ఉద్యోగం ఇస్తారా?

రాజాధిరాజు : ఇస్తాను కానీ అసలు నీకు ఉద్యోగం ఎందుకో చెప్పు.

కళ్యాణవల్లి : సరదాకి.

రాజాధిరాజు : కాని అవసరానికి కాదుగదా!

కళ్యాణవల్లి : సరదాగా అవసరాలు తీర్చుకోవడానికి. అవసరాలు సరదాగా తీర్చుకోవడానికి.

రాజాధిరాజు : ఇలా ఒకే డైలాగ్ రెండుసార్లు చెప్పడంకన్నా నువ్వు అర్ధనగ్నంగా కనిపించటం హాయిగా ఉంది.

కళ్యాణవల్లి : మరెందుకు చెప్పండి ఆలస్యం— ఎప్పాయింట్‌మెంట్ ఆర్డర్ మీద సంతకం పెట్టాక ఎక్కడికైనా వెడదామంటారా, ఎక్కడికైనా వెళ్ళొచ్చేక ఎప్పాయింట్‌మెంట్ ఆర్డర్‌మీద సంతకం చేస్తారా?

రాజాధిరాజు : ఇదుగో ఇలాంటి మడత డైలాగులే నా కొద్దన్నాను. పైగా నే నలాంటి మగాణ్ణి కాదు.

కళ్యాణవల్లి : అలాంటి మగాడు కాదా, అసలు మగాడే కాదా?

రాజాధిరాజు : కాదు. ఇప్పుడొచ్చిన నష్టమేమిటి?

కళ్యాణవల్లి : కానివాళ్ళని చాలామందిని చూశాను. కానీ కాదు అని ఇంత నిబ్బరంగా చెప్పే వాళ్ళని మిమ్మల్నే చూశాను.

రాజాధిరాజు : నువ్వు మరీ పచ్చిగా మాట్లాడు తున్నావు.

కళ్యాణవల్లి : అందుకే ఈ సమాజంలో కొద్దో గొప్పో బతకగలుగుతున్నాను.

రాజాధిరాజు : అంత కసి ఉందా ఈ సమాజంమీద?

కళ్యాణవల్లి : ఉంది. కులం ప్రాతిపదికమీద నా శీలాన్ని శంకించే ఈ సమాజంమీద, నా బతుకు నన్ను బతక నివ్వండి మొర్రో అని ఏడుస్తున్నా నన్ను బతకనివ్వని ఈ సమాజంమీద, చాన్సు దొరికితేచాలు నన్ను అథఃపాతాళంలోకి తోసేయ్యాలని చూసే ఈ సమాజంమీద మనిషికి ఉండాల్సినంత పగ ఉంది. ద్వేషం ఉంది. ఏం నా కథ వినాలని ఉందా?

రాజాధిరాజు : లేదు. నువ్వు చెప్పిన 'కొద్ది మాట ల్లోంచే నీ కథ ఏమిటో వూహించలేకపోయినా ఎలాటిదో వూహించగలను. నీకు ఉద్యోగం చాలా అవసరమా!

కళ్యాణవల్లి : చచ్చినంత అవసరం.

రాజాధిరాజు : అయితే నేను అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పు.

కళ్యాణవల్లి : మీ ప్రశ్నలకు కరెక్టుగా సమాధానాలు చెబితే తప్పక ఉద్యోగ మిస్తారా?

రాజాధిరాజు : శాయశక్తులా ప్రయత్నిస్తాను.

కళ్యాణవల్లి : ధైర్యంగా చెప్పలేరా?

రాజాధిరాజు : లేను. ఇక్కడ ఎన్నో లావాదేవీలు ఉంటాయి. నీకు తెలియనిది ఏముంది?

కళ్యాణవల్లి : సరే, ఆ ప్రశ్నలేవో అడగండి.

రాజాధిరాజు : (ఫైలు చూస్తూ) ఆ నీ పేరు కళ్యాణవల్లి అన్నావుకదూ—నువ్వేం చదివావ్?

కళ్యాణవల్లి : బియెస్సీ.

రాజాధిరాజు : నీ వయస్సు?

కళ్యాణవల్లి : ఆడదాని వయసు, మగాడి జీతం అడక్కూడదంటారు.

రాజాధిరాజు : ఇంటర్వ్యూలో అడగచ్చు. కావాలంటే నా జీతం కూడా చెబుతాను.

కళ్యాణవల్లి : మీ జీతం గొడవ నా కెందుకు— నా వయసు ఇరవై ఒకటి.

రాజాధిరాజు : టైపొచ్చునా?


కళ్యాణవల్లి : రాదు.


రాజాధిరాజు : షార్టుహేండ్ వచ్చునా?

కళ్యాణవల్లి : రాదు.
రాజాధిరాజు : లోగడ ఏమైనా అనుభవముందా?
కళ్యాణవల్లి : ఎందులో?
రాజాధిరాజు : రామచంద్ర—
(ప్యూన్ పరుగెత్తుకొచ్చాడు.)
ప్యూన్ : పిలిచారా సార్ !
రాజాధిరాజు : లేదు. అరచాను. మధ్యలో వచ్చావంటే కరుస్తాను. పోయి నీ పని చూసుకో.
(వెళ్ళిపోయి తన స్టూల్‌మీద కూర్చున్నాడు.)
రాజాధిరాజు : తల్లీ! కళ్యాణవల్లీ !
కళ్యాణవల్లి : ఎందుకు సార్! నన్ను తల్లీ చెల్లీ అని పిలుస్తారు. అంత అమ్మమ్మలా కనిపిస్తున్నానా మీ కంటికి. హాయిగా చక్కగా "కల్యాణ్" అని పిలవలేరూ!
రాజాధిరాజు : లేను. ఇప్పుడు 'కల్యాణ్' అని పిలవమంటావు. రేప్పొద్దున్న 'సారా' అని పిలవమంటావు. ఈ బాధను నే నెక్కడ

రాజాధిరాజు! సరే వెళ్ళవమ్మా.
కళ్యాణవల్లి : అదే వద్దన్నాను, సార్! ఉద్యోగం ఇవ్వకపోయినా పర్లేదు కానీ—నన్ను అమ్మా, తల్లీ అని మాత్రం పిలవకండి, సార్ !
రాజాధిరాజు : సరే ఉద్యోగం ఇవ్వనులే. నువ్వెళ్ళు, కళ్యాణివల్లీ !
కళ్యాణవల్లి : అంతేనా, సార్! నన్ను కల్యాణ్ అని పిలవరా?
రాజాధిరాజు : పిలవను. వెళ్ళు.
కళ్యాణవల్లి : హు!
(విసురుగా వెళ్ళిపోయింది.)
రాజాధిరాజు : అబ్బ ! ఎక్కడో మెంటల్ కేసు. పదినిమిషాలు మాట్లాడేసరికి బుర్ర విశాఖపట్నం పిచ్చాసుపత్రికి వెళ్ళొచ్చేసింది.
(కాలింగ్ బెల్ నొక్కుతూ 'ప్యూన్' అని అరచాడు. ప్యూన్ పరిగెత్తి వచ్చాడు.)
ప్యూన్ : సార్! మీరు నన్ను పిలిచినా వస్తాను,

(వెళ్ళి కూర్చున్నాడు. రాజాధిరాజు ఇంకా కాఫీ తాగుతూనే ఉన్నాడు.)
ప్యూన్ : సత్యమూర్తి...సత్యమూర్తి... సత్యమూర్తి!
రాజాధిరాజు : ఏడి కంగారు బంగారంగానూ! నేను కాఫీ తాగకుండా పిలుస్తాడు, పైగా మూడుసార్లు పిలుస్తాడు.
(కాఫీ తాగి అక్కడ పెట్టాడు. సత్యమూర్తి వచ్చి విష్ చేశాడు. కూర్చోమంటే కూర్చున్నాడు)
రాజాధిరాజు : పేరు.
సత్యమూర్తి : అది అప్లికేషన్లో ఉంది.
రాజాధిరాజు : వయస్సు?
సత్యమూర్తి : అదీ అప్లికేషన్లో ఉంది.
రాజాధిరాజు : చదువు—
సత్యమూర్తి : అదీ అప్లికేషన్లో నే ఉంది.
రాజాధిరాజు : ఏమిటి— ఏమడిగినా అప్లికేషన్లో ఉందంటావ్?






పడగలను?
కళ్యాణవల్లి : సరే—ఇంతకీ ఎందుకు పిలిచారో చెప్పండి.
రాజాధిరాజు : పిలిచిన తర్వాత చెప్పకుండా ఉండగలనా? నిన్ను చూస్తుంటే—నువ్వు తెలివి తక్కువదానివో, తెలివి ఎక్కువదానివో నాకు తెలీడం లేదు. ఉద్యోగానికి వెళ్ళేటపుడు ఇలా ఎవరైనా వెళ్ళమన్నారో, నువ్వే వచ్చావో, నిజంగా నువ్వు మంచిదానివో, కావో నాకు ఏమీ అర్థం కావడంలేదు.
కళ్యాణవల్లి : అయితే ఉద్యోగం ఇవ్వరా, సార్?
రాజాధిరాజు : అదేమిటో ఆడవాళ్ళంటే నాకు సహజంగా ఉండే సాఫ్ట్ కార్నర్ వల్ల ఉద్యోగం ఇవ్వాలనే ఉంది. కానీ...
కళ్యాణవల్లి : సాగ్ సార్! మా అమ్మకు ఉన్న ఆరుగురు ఆడపిల్లల్లో నేను ఒక్కత్తెనే ఆరోదాన్ని, సార్! దయజూడండి, సార్!

కాలింగ్ బెల్ నొక్కినా వస్తాను. కానీ మీరు రెండు పనులూ చేస్తున్నారు.
రాజాధిరాజు : చేస్తే—నీ కేమైనా అభ్యంతరమా ?
ప్యూన్ : అభ్యంతరం ఏమీలేదు. అనవసరంకదా అని.
రాజాధిరాజు : నాకు అవసరమే. ఇంతకీ నువ్వు కాఫీ ఇస్తావా, ఇవ్వవా?
ప్యూన్ : మీరు అడగలేదుకదా, సార్!
రాజాధిరాజు : అడగనిస్తేకదా నువ్వు. అనవసరంగా కాలింగ్‌బెల్‌మీద కాసేపు దంచిపారేసావు.
(ప్యూన్ కాఫీ ఇచ్చాడు.)
ప్యూన్ : ఇదుగో, సార్!
రాజాధిరాజు : ఆ చూడు నేను కాఫీ తాగాక, సత్యమూర్తిని పిలు. ఒక్కసారే పిలు— వస్తాడు.
ప్యూన్ : ఒకే, సార్!

సత్యమూర్తి : అప్లికేషన్లో ఉన్నవే మళ్ళీ మళ్ళీ అడుగుతుంటే ఇంకేమంటాను?
రాజాధిరాజు : లోగడ అనుభవం ఏమన్నా ఉందా?
సత్యమూర్తి : మీరు ఉద్యోగం ఇస్తే అనుభవం వస్తుంది. ఎవడూ ఉద్యోగం ఇవ్వకుండా అనుభవం ఎలా వస్తుంది?
రాజాధిరాజు : నేను కొన్ని ప్రశ్నలేస్తాను. సరిగ్గా సమాధానం చెబుతావా?
సత్యమూర్తి : సమాధానం అనేది ప్రశ్ననిబట్టి ఉంటుంది. ప్రశ్న పిచ్చిగ పిచ్చిగా ఉంటే సమాధానం తల తిక్కగా ఉంటుంది. మరో విషయం. అడగాల్సిన ప్రశ్నలన్నీ ఒకేసారి అడిగితే—వన్ బై వన్—అన్నిటికి సమాధానాలు చెప్పేస్తాను.
రాజాధిరాజు : ఇంటరెస్టింగ్! యూరోపు ఆర్థిక మంత్రి ఎవరు? మన విదేశాంగ మంత్రి ఎన్నిసార్లు విదేశాలకు వెళ్ళి వచ్చారు?

కల్బుబుల్ హామిస్పైడ్ అంటే ఏమిటి? మందార మొక్క బొటానికల్ పేరేమిటి? ఎన్టీ రామారావు ముఖ్యమంత్రి అవుతాడా, అవడా?

మన దేశాని కెన్ని రాష్ట్రాలు, మన రాష్ట్రానికి ఎన్ని జిల్లాలు, మన జిల్లాకి ఎన్ని తాలూకాలు? కుంతిదేవి ద్రుపద మహారాజుకు ఏమవుతుంది?

సత్యమూర్తి : దార్లో ఎదురవుతుంది.—

(సత్యమూర్తి కుర్చీలోంచి లేచి కుర్చీ ఎత్తి విసురుగా నేల మీద కొట్టాడు. రాజాధిరాజు ఆశ్చర్యపోయాడు.)

సత్యమూర్తి : నేను వెలిగించబోయే గుమాస్తాగిరికి మీరు అడిగే వెర్రి ప్రశ్నలకూ సంబంధం ఏమిటి? ఐరోపా ఎక్కడుందో తెలీని మీకు దానికి ఆర్థిక మంత్రి ఎవడో కావాలి? విదేశాంగ మంత్రి ఎన్నిసార్లు విదేశాలు వెళ్ళాడో తెలుసు కోవడానికి నే నేమన్నా ఆయన సెక్రటరీ ననుకున్నావా? పిచ్చివేషాలేస్తే నీ అంతట నువ్వు ఆత్మహత్య చేసుకునేలా చేసేస్తాను—అప్పుడు కల్బుబుల్ హామిస్పైడ్ గురించీ మందార మొక్క గురించీ ఎన్. టి. ఆర్. గురించీ ఆలోచిద్దువుగాని.

నాలాంటి వాడికి ఎలాగా ఉద్యోగం ఇవ్వరని తెలుసు. అయినా మీలో గల శాడిజాన్ని ప్రదర్శించడానికి ప్రశ్న వేస్తే — సహించడానికి, భరించడానికి ఇక్కడ ఎవరూ సిద్ధంగా లేరు.

రాజాధిరాజు : ఏం చేస్తావ్?

సత్యమూర్తి : చచ్చు ప్రశ్న—ఏం చేయలేనని అడుగు—ఉన్న పళంగా విను నాలుగు తన్న మంటావా?

రాజాధిరాజు : అదే జరిగితే—ఏం జరుగుతుందో తెలుసా?

సత్యమూర్తి : తెలుసు. పోలీసులకు ఫోన్ చేస్తారు. వాళ్ళొచ్చి నన్ను లాకప్‌లో పడేస్తారు. పర్లేదు—ఆ రూపేణా నాల్రోజులు తిండి పెడతారు.

రాజాధిరాజు : మిస్టర్! నిన్ను చూస్తుంటే ఒకప్పటి నా మొహాన్ని నేను అద్దంలో చూసుకున్నట్టుగా ఉంది. అందుకనే నీ మీద చాలా జాలేస్తోంది.

సత్యమూర్తి : ఆపండి. అనవసరంగా నా మీద ఎవరైనా జాలిపడితే ఒళ్ళు మండిపోతుంది నాకు.

రాజాధిరాజు : అనవసరంగా కాదు. అవసరంగానే పడుతున్నాను.

సత్యమూర్తి : అయితే ఉద్యోగం ఇస్తారా?

రాజాధిరాజు : అదీ...

సత్యమూర్తి : నాకు తెలుసు. మీ రివ్వలేరు. ఉత్తర దక్షిణాల్లేని నాలాంటి వాడికి ఉద్యోగమిస్తే మీరటు తూర్పుకీ పడమరకీ కూడా కొరగాకుండా పోతారు. అందుకే నా మీద జాలి పడద్దంటున్నాను. వీలైతే మీ మీద మీరు జాలి పడండి—మనను చంపుకు బ్రతుకుతున్నందుకు. వస్తాను గుడ్‌బై.

రాజాధిరాజు : ఎంత బాగా మాట్లాడావయ్యా ఆ కుర్రాడా?

(సత్యమూర్తి వెళ్ళిపోయాడు. ప్యూన్ పరుగెత్తుకుని వచ్చాడు.)

ప్యూన్ : సార్!

రాజాధిరాజు : ఏమిటి?

ప్యూన్ : ఇంటర్వ్యూ మీరు చేశారా, ఆ అబ్బాయి చేశాడా?

రాజాధిరాజు : మీ ఆఫీసర్లు ఇంకా రాలేదేమిటి?

ప్యూన్ : అదే నాకూ అర్థం కావడంలేదు బాబూ!

రాజాధిరాజు : నాకు బాగా తలపోటుగా ఉంది. కాండిడేట్స్‌ని రెండు గంటల తర్వాత రమ్మను.

ప్యూన్ : మేడ మీద గది ఉంది, బాబూ! అక్కడ విశ్రాంతి తీసుకోండి.

రాజాధిరాజు : వెరీ గుడ్. కాసేపు నన్ను ఎవరూ డిస్టర్బ్ చేయద్దు.

ప్యూన్ : వోకే సార్!

(రాజాధిరాజు బ్రీఫ్ కేసుతో మేడమీదకు వెళ్ళాడు. ప్యూన్ బైటకు వెళ్ళివచ్చి తన స్టూల్‌మీద కూర్చున్నాడు. కునికిపాట్లు పడటానికి సిద్ధంగా ఉన్నాడు. ఆఫీసర్ ఆంజనేయులు వచ్చాడు. నిప్పు తాకిన కోతిలాగ గంతులేస్తున్నాడు.

ప్యూన్ ధడాలున లేచి నిలుచున్నాడు. ఆంజనేయులు వచ్చి అటూ ఇటూ తిరుగుతున్నాడు.)

ఆంజనేయులు : అబ్బబ్బ! బ్లాకులో పంచదారనీ అప్లంబు చేయకుండానే గ్యాస్ కనెక్షన్‌నీ సంపాయించవచ్చునేమో కానీ— ఈ రోజుల్లో సొంత డబ్బుతో టాక్సీ ఎక్కగలమా? ఎక్కలేము.

ప్యూన్ : టాక్సీ ఏమిటండీ?

ఆంజనేయులు : అదేవోయ్, ఇవాళ ఆటోలు స్ట్రయిక్ కదా!

ప్యూన్ : అయితేనండీ—

ఆంజనేయులు : అబ్బ, బేతాళుడి తమ్ముడిలాగ అన్నీ క్వశ్చన్ మార్కులే వేస్తావే? ఆటోలు లేక, టాక్సీ ఎక్కలేక సిటీ బస్సులో పడొచ్చే సరికి ఈ టైమయింది.

ప్యూన్ : అందుకే రోజా సిటీ బస్సులో పడొచ్చే వాళ్ళమీద ఆలస్యమైందని ఎగిరెగిరి పడకూడదంటే.

ఆంజనేయులు : సందు దొరికితే చాలు పెట్టేద్దామని చూస్తావు—వేలు!

ప్యూన్ : నా మాట విని మీరు కూడా వో సైకిల్ కొనుక్కోండి—రోజా టంచన్‌గా ఆఫీసు కొచ్చెయచ్చు.

ఆంజనేయులు : ఇంత బ్రతుకూ బ్రతికి ఇంటి వెనకాల చచ్చినట్టు—ఆఫీసరు హోదాలో ఉండి నేను సైకిల్ కొనుక్కోనా?

ప్యూన్: మీరు చెబితే వినరు.

ఆంజనేయులు: అంటే, కొడితే ఏడుస్తాననా? ఒరేయ్ ఒరేయ్! నిన్నూ... అన్నట్టు ఇవాళ ఇంటర్వ్యూలున్నాయికదా—ఒక్కడూ కనబడ్డేం?

ప్యూన్: మీరు ఒంటి గంటకి ఆఫీసు కొస్తే ఎలా కనపడతారండీ!

ఆంజనేయులు: ఒంటి గంటకి కాదు. నాలుగ్గంటల కొస్తాను. ఉద్యోగం కోసం వచ్చిన వాళ్ళు కూర్చోవాలా, అక్కర్లేదు.

ప్యూన్: కొంతమందికి ఇంటర్వ్యూలు అయిపోయాయండి. మరి కొంతమంది మధ్యాహ్నం సించొస్తారండి.

ఆంజనేయులు: అంటే నేనులేకుండానే ఇంటర్వ్యూలు జరిగి పోయాయన్నమాట.

ప్యూన్: అయ్యో రొచ్చేదాకా ఆవాళ్ళ ఆగుద్దేటుండి.

ఆంజనేయులు: నేను లేకుండా ఇంటర్వ్యూలు చేసిన గాడి దెవ్రా—నువ్వేనా?

ప్యూన్: గాడి దంటారు, నువ్వేనా అంటారు. నేను గాడిద నెందుకవుతానండి.


ఆంజనేయులు: మరెవ్రా?

ప్యూన్: మీ మొగుడండి.

ఆంజనేయులు: ఆ!

ప్యూన్: అట్లాగని ఆయనే చెప్పారండి.

ఆంజనేయులు: ఆ వచ్చిన వాడు నేను మీ ఆఫీసరు



మొగుణ్ణని నీతో చెప్పాడా?
ప్యూన్: చెప్పారండి. నాకు ప్రమోషన్‌కూడా ఇస్తున్నారండి.
ఆంజనేయులు: ఏమిటి, నీకు ప్రమోషనా?
ప్యూన్: అవునండి.
ఆంజనేయులు: అసలే బస్సులో వచ్చానేమో, బస్తాలో వేసి కూరేసిన టమోటాలాగా ఒళ్ళు హూనమైపోయింది. నువ్వు చెప్పిన వార్త వల, బుర్ర తెలుగు సినిమా చూసినట్టయిపోయింది. కాస్త కాఫీ తగలెయ్!
ప్యూన్: లేదండి. అయ్యగారు తాగేశారండి.
ఆంజనేయులు: ఎవర్రా నీకు అయ్యగారు!
ప్యూన్: మీరేనండి. కాని, ఆ వచ్చినయన మీకు అయ్యగారు కదండి. అందుచేత నాకు అయ్యగారి కయ్యగారు కదండి.
ఆంజనేయులు: ఎవర్రా వాడు? సరిగ్గా ఇవేళే తగులడ్డాడు. హెడ్డాఫీసు నుంచి ఎవడూ వస్తున్నట్టు ఇన్‌ఫర్మేషనైనా లేదూ! ఇంతకి ఎలా ఉన్నాడు వాడు?
ప్యూన్: చాలా అందంగా ఉన్నారండి. నాకు ప్రమోషన్‌కూడా ఇస్తానన్నారండి.
ఆంజనేయులు: ఖర్మ. ఇంక వాడి మీద నువ్వు ఈగ కూడా వాలనివ్వవు. ఇంతకీ ఆ శాల్తీ ఏదీ?
ప్యూన్: మేడమీద గదిలో విశ్రాంతి తీసుకుంటున్నారండి.
ఆంజనేయులు: నిన్ను తగలెయ్య! మరి ఇందాకటి నుంచీ ఆ విషయం చెప్పి చావవేం?
ప్యూన్: మీ రా విషయం అడిగి చావలేదు కదండి.
ఆంజనేయులు: ఒరేయ్! వాడు ప్రమోషన్ ఇస్తానంటేనే నన్ను ఎదిరిస్తున్నావ్. ఇస్తే నా మొహం చూస్తావా?
ప్యూన్: చూడనండి, మీ కా అనుమానం అక్కర్లేదు.

ఒరేయ్ ఆంజనేయులూ, ఆంజనేయులూ అనే పిలుపు, ఆ పిలుపుతో బాటు సన్నగా తోటకూర కాడలాంటి శాల్తీ బయటినుంచి లోపలికొచ్చాయి.

సుబ్బారావు: ఒరేయ్ ఆంజనేయులూ!
ఆంజనేయులు: నువ్వ్రట్రా సుబ్బారావు! ఏమిటి ఇలా వూడిపడ్డావు?
సుబ్బారావు: పడక తప్పలేదు. పడ్డాను.
ఆంజనేయులు: ఇంతకి ఏమిటి గొడవ?
సుబ్బారావు: ఏం చెప్పమంటావ్ నా మొహం?
ఆంజనేయులు: అదే చెప్పు!
సుబ్బారావు: ఆ!
ఆంజనేయులు: ఐయాం సారీ రా, ఏదో మూడ్‌లో ఉండి. ఇదుగో రామచంద్రుడూ! నాకూ, మా సుబ్బారావుకి రెండు స్పెషల్ కాఫీ పట్రా.
ప్యూన్: ఒకే సార్!

ఫ్లాస్క్‌తో బయటకు వెళ్ళాడు.

ఆంజనేయులు: ఇప్పుడు చెప్పరా.
సుబ్బారావు: మరేం లేదురా, ఆఫీసరూ! మీ ఆఫీసులో కొన్ని కుర్చీలు ఖాళీగా ఉన్నాయని తెలిసింది.
ఆంజనేయులు: తెలిస్తే...
సుబ్బారావు: నాకు వేలు విడిచిన మేనమామ తమ్ముడు ఒకడున్నాడు.
ఆంజనేయులు: వేలు విడవని మేనమామలకే ఈ రోజుల్లో దిక్కులేదు.
సుబ్బారావు: మాట పూర్తి కాకుండానే మంత్రాలు చదివేసి అక్షింత లేసేస్తే ఎలాగా? ఉండు. అతగాడికే మా అమ్మాయి అరుంధతి నిచ్చి పెళ్ళి చేసి అరుంధతీ నక్షత్రం చూపించి పంపేద్దామనుకుంటున్నాను.
ఆంజనేయులు: ప్లాను బాగానే ఉంది కానీ...
సుబ్బారావు: కానీ అర్ధణాలు వెళ్ళిపోయి చాలా ఏళ్ళయింది. ఇది పైసల కాలం. ఇంకా కానీలు పట్టుకుని వేళ్ళాడుతావేం?
ఆంజనేయులు: అది కాదురా! మా ఆఫీసులో ఖాళీ అయింది ఒకే ఒక్క కుర్చీ. ఆ కుర్చీ గురించి మంత్రి గారి దగ్గరనుంచి కౌన్సిలర్ గారిదాకా కలగ జేసుకుంటున్నారు.
సుబ్బారావు: ఇహనేం పీడా పోయింది. వాళ్ళల్లో ఎవరి కిచ్చినా మరోవాళ్ళకి కోపలొస్తాయి కనక మా అల్లుడి కిచ్చెయ్. పిట్ట తగువూ—పిట్ట తగువూ పిల్లి తీర్చినట్టవుతుంది.
ఆంజనేయులు: మీ అల్లుడు పిల్లి అంటావు. ప్లాను బాగానే ఉంది కానీ, ప్రయోజనం లేదు.
సుబ్బారావు: అతనికి నిన్నటి నుంచీ జ్వరం.
ఆంజనేయులు: ఇంటర్వ్యూ పేరు చెప్పేసరికే జ్వరం అయితే ఇంక ఉద్యోగ మేం చేస్తాడు?
సుబ్బారావు: చచ. అదేం కాదురా!
ఆంజనేయులు: అయినా నేను ఉద్యోగ మివ్వలేనురా.

మంత్రిగారి కాండిడేటుకి ఇవ్వకపోతే లేనిపోని గొడవలొస్తాయి.

సుబ్బారావు: సర్లే ఇదంతా నా దురదృష్టం. నేను లేచిన వేళావిశేషం.
ఆంజనేయులు: అంత నిరాశ పడిపోతే ఎలాగరా?
సుబ్బారావు: పొద్దున్నే లేచి ఎవడి మొహం చూశావో!
ఆంజనేయులు: అద్దంలో నీ మొహం నువ్వే చూసుకుని ఉంటావు.
సుబ్బారావు: నిజమే అయి ఉంటుంది కానీ, నిన్నే తలుచుకుని ఉంటాను.
ఆంజనేయులు :ఇదో హటా, ఇంతకి ఏమయిందో చెప్పు.
సుబ్బారావు: మా పిచ్చాసుపత్రి నుంచి ఒకాడు తప్పించుకు పారిపోయాడు. వాడి పేరు రాజా. పేరడిగితే రాజాధిరాజని చెబుతాడు.

రాజాధిరాజు పైనుంచి 'ప్యూన్' అంటూ అరుస్తూ కిందికి వచ్చేశాడు. ఆంజనేయులు అటెన్షన్‌లోకి వచ్చేశాడు. సుబ్బారావుని చూసి రాజాధిరాజు స్టన్నయి పోయాడు. రాజాధిరాజుని చూసి సుబ్బారావు ఆశ్చర్యపోయాడు.


ఆంజనేయులు: నమస్కారం సార్! ఐయామ్ సారీ సర! నే నెప్పుడూ లేటుగా రాను సార్! ఇవాళే లేటయ్యాను. సార్!

సుబ్బారావు ఆంజనేయులు కేసి మతి పోయినట్టు చూస్తున్నాడు. )

ఆంజనేయులు: సార్ సార్! ఎంత ఫామిలీ ప్లానింగ్ రోజులైనా చచ్చి మీ కడుపున పుడతాను, సార్! నా మీద కంప్లయింట్ రాయకండి, సార్!

రాజాధిరాజు మాట్లాడలేదు. సుబ్బారావు అయోమయంలోంచి తేరుకున్నాడు. )

సుబ్బారావు: ఒరేయ్! నీకుకాని మతి పోయిందా?
ఆంజనేయులు: నోర్ముయ్. పిచ్చాసుపత్రి డాక్టరుకి లోకమంతా పిచ్చోళ్ళుగానే కనిపిస్తారు. నా కేమి మతి పోలేదు. ఈయన ఎవరనుకున్నావు?
సుబ్బారావు: ఎవరు?
ఆంజనేయులు: నాపై ఆఫీసరుగారు— హెడ్డాఫీసు నుంచి నుంచి వచ్చారు.
సుబ్బారావు: సందేహం లేదు. నువ్వుకూడా మా



ఆసుపత్రిలో ఉండాల్సిందే!

ఆంజనేయులు: అయోమయంగా మాట్లాడకు.

సుబ్బారావు: ఇంతకీ వీడెవరనుకుంటున్నావ్?

ఆంజనేయులు: ఒరేయ్! ఆయన్ను పట్టుకుని వాడు, వీడు అని నా ఉద్యోగం వూడగొట్టకు.

సుబ్బారావు: ఒరేయ్ ఆంజనేయులూ! నువ్వు కుప్పి గంతులు వేయకుండా నా మాట విను. విన్నాక ఎలాగా గంతులు వేయాల్సి వస్తుంది.

ఆంజనేయులు: ఏమిటో తొందరగా చెప్పేడు. నాకు అవతల ఆఫీసరుగారితో పని.

సుబ్బారావు: మా పిచ్చాసుపత్రి నుండి పొద్దున్నే ఒకాడు పారిపోయాడు. పేరు రాజని చెప్పానే—వాడే వీడు.

ఆంజనేయులు: ఆ!

సుబ్బారావు: ఏరా పిచ్చి వెధవా! నువ్వు ఆఫీసరువా? మర్యాదగా ఆసుపత్రికి వస్తావా, రావా?

బెదిరించి లొక్కురావడానికి మా ఆసుపత్రి వాళ్ళిచ్చిన మనిషే భీమరాజు.

రాజాధిరాజు : తిండికి తిమ్మరాజు, పనికి పోతరాజు, పేరు భీమరాజు.

సుబ్బారావు : ఒరేయ్ భీముడూ, భీముడూ!

(భీమరాజు వచ్చాడు. అచ్చం భీముడులాగే ఉన్నాడు.)

భీమరాజు : నువ్విక్కడున్నావా?

రాజాధిరాజు : నువ్విక్కడకి వచ్చావా?


భీమరాజు : నువ్వెక్కడికి కెళితే అక్కడి కొస్తాను.

రాజాధిరాజు : సైతాన్లాగ.

భీమరాజు : ఒరేయ్!

రాజాధిరాజు : వూరికే వోవర్ యాక్షన్ చేయకు. నీతో వస్తాన్లే. కాని, ఒక్క నిమిషం. ఇదుగో, ఆఫీసరూ—

ఆంజనేయులు : ఏమిటి?




రాజాధిరాజు: నేను రాను. నన్ను కొడుతున్నారు.

సుబ్బారావు: కొట్టకపోతే నువ్వు సినిమా తారలా ఉన్నావని నిన్ను ముద్దెట్టుకుంటారు.

రాజాధిరాజు: నాకు పిచ్చి లేదు. వీకే పిచ్చి. అసలీ లోకానికంతకీ పిచ్చే. కొందరికి ప్రేమ పిచ్చి. కొందరికి డబ్బు పిచ్చి. మరి కొందరికి పేరు పిచ్చి. ఇంకొందరికి ఆడపిచ్చి. ఏ పిచ్చీ లేనివాణ్ణి నేనొక్కణ్ణే తెలుసా?

సుబ్బారావు: తెలుసు తెలుసు. మన పిచ్చాసుపత్రిలో అందరూ ఈ సంగతే చెప్పుకుంటున్నారు.

ఆంజనేయులు : ఒరేయ్! ఇదంతా నిజమే?

సుబ్బారావు : కాదురా అబద్ధం. ఒరేయ్ రాజా! మర్యాదగా వస్తావా భీమరాజుని పిలవమంటావా? భీముడూ, భీముడూ!

ఆంజనేయులు : మధ్యలో వాడెవడూ?

సుబ్బారావు : ఇలా ఎవడైనా పిచ్చోడు తప్పిపోయినపుడు ఎక్కడి కెళ్ళినా తీసుకెళ్ళడానికి,

రాజాధిరాజు : నీకు సంపాదనమైన ఏ ఇబ్బందులున్నాయో ఆఫీసుకు రావడం ఆలస్యమైందని, ఇంటర్వ్యూలు నేను చేశాను.

ఆంజనేయులు : నా ఖర్మ.

రాజాధిరాజు : పూర్తిగా చెప్పనీ. సత్యమూర్తి అని ఒక కుర్రాడు వచ్చాడు. బుద్ధిమంతుడు—ఉద్యోగం అతనికే ఇవ్వాలి. కాని, వాసు అనీ మంత్రిగారి తాలూకు ఒకడొచ్చాడు. వాడికే ఉద్యోగం ఇయ్యి. లేకపోతే ఇబ్బందుల పాలవుతావు.

ఆంజనేయులు : తెలివిగానే మాట్లాడుతున్నాడు కదురా—పిచ్చి అంటావ్?

రాజాధిరాజు : తెలివిగా మాట్లాడేవాళ్ళనే కదా పిచ్చివాళ్ళు అంటుంది లోకం. చూడు, డాక్టరూ! కళ్యాణవల్లి అని ఒక పిల్ల వచ్చింది. ఆ అమ్మాయి పిచ్చాసుపత్రినుంచి పారిపోయి వచ్చిందని నా అనుమానం. ఇది అబద్ధమైతే పదిరోజుల్లో పిచ్చాసుపత్రికి వచ్చేస్తుందని నా నమ్మకం.

సుబ్బారావు : సర్లే పద వెడదాం.

భీమరాజు : వూ పద!

రాజాధిరాజు : ఇదుగో భీముడూ! వూరికే గాండ్రించకు. వస్తానని చెప్పానుకదా!

ఆంజనేయులు : ఇతనికి పిచ్చి అంటే నేను నమ్మలేకపోతున్నానురా!

సుబ్బారావు : ఏం చెప్పమంటావ్—డబల్ ఎం. ఏ. పాసయ్యాడు. గోల్డ్ మెడల్స్ సంపాదించాడు కానీ, చిన్న ఉద్యోగం సంపాదించలేకపోయాడు. చాలాసేపు మామూలుగానే మాట్లాడతాడు కాని, సడన్‌గా మారిపోయి నానా భీభత్సం చేస్తాడు. ఏస్తావా, తమ్ముడూ!

రాజాధిరాజు : అలాగే, అమ్మడూ! ఈ మాట లేమీ నమ్మకండి, సార్! నాలాంటి నిరుద్యోగులు బయట ఉంటే అల్లరి చేస్తారనీ కొందర్ని పిచ్చాసుపత్రుల్లోను, ఇంకొందరిని జైళ్ళల్లోనూ పడేస్తోంది ప్రభుత్వం.

సుబ్బారావు: వూ. పద పద!

భీమరాజు : నడు నడు.

రాజాధిరాజు : వూ పదండి పదండి. మీ ఇద్దర్నీ పిచ్చాసుపత్రిలో పడేయాలి.

(ముగ్గురూ కదిలారు.)

ఆంజనేయులు : సారీ రా...మీ వాడికి ఉద్యోగం ఇవ్వలేనందుకు.

సుబ్బారావు : కాదులే. నీకు థాంక్స్ చెప్పాలి—వీణ్ణి అప్పగించినందుకు. వస్తాను.

రాజాధిరాజు : నేనూ వస్తాను.

(ముగ్గురూ వెళ్ళారు. అంజనేయులొచ్చి కుర్చీలో కూలబడ్డారు.)

ఆంజనేయులు : అబ్బ! తల తిరిగిపోతోంది. ఇది కలో నిజమో వైష్ణవమాయో ఏమీ అర్థమయి చావడం లేదు.

(ప్యూన్ ఫ్లాస్కుతో వచ్చాడు.)

ప్యూన్ : మీరిలా ఖంగు తింటారని నాకు తెలుసు, సార్! అందుకే స్ట్రాంగ్ కాఫీ తీసుకొచ్చాను.

(ఆంజనేయులు కిచ్చాడు. మరో కప్పులో పోసుకుని మేడమీద కెళ్ళబోయాడు. కాఫీ తాగుతూనే అరిచాడు ఆంజనేయులు.)

అంజనేయులు : ఒరేయ్! అటెక్కడికి?

ప్యూన్ : అయ్యగారికి కాఫీ ఇచ్చొస్తాను, బాబూ!

ఆంజనేయులు : వాడు అయ్యగారూ కాదు, ఆఫీసరూ కాదు—పిచ్చాసుపత్రినుంచి పారిపోయి వచ్చిన పిచ్చోడు.

ప్యూన్ : బాబూ! అట్లాగంటే కళ్ళుపోతాయి, బాబూ!

ఆంజనేయులు : ఏమీపోవు. వాణ్ణి ఆ క్రితేడీ పిచ్చాసుపత్రివాళ్ళు లొక్కెళ్ళారు.

ప్యూన్ : నిజమా? అయితే మరి నా ప్రమోషన్!

★